సుఫల
www.aksharamtelugudaily.com
అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
అనుబంధ సంచిక
బుధవారం 26, జూన్ 2024 పేజీలు : 4

పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా...

# అంగన్వాడీ అభివృద్ధి



- జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి
- ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్
- త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌళిక వసతుల కల్పన
- పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు
- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ

**భద్రాద్రి జిల్లా/ పాల్వంచ/ అక్షరం న్యూస్:** పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్వాడి అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. మంగళవారం రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, మిగతా2 లో..



## రైతు భరోసా పథకం

# సాగు చేస్తున్న రైతులకే అందించాలి

- రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా వర్తింప చేయవద్దని విజ్ఞప్తి చేసిన రైతులు
- లక్ష్మీదేవి పల్లి రైతు వేదికనుంచి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్: జితేష్ వి. పాటిల్

రైతు భరోసా పథకంపై రైతులు అభిప్రాయాలను రాతపూర్వకంగా తెలియజేయాలని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులను కోరారు. మంగళవారం హైదరాబాదు నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం అనే కార్యక్రమం ద్వారా ఐదు రైతు వేదికలలో పాల్గొన్న రైతులతో ఆయన మాట్లాడారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక రైతు వేదిక చొప్పున ఐదు రైతు వేదికల్లో లక్ష్మీదేవి పల్లి, కోయగూడెం, ములకలపల్లి, బూర్గంపాడు మరియు చర్ల లో ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల నుండి రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్ష్మీదేవి పల్లి రైతు వేదికలో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొని రైతులు తమ అభిప్రాయాలను తెలియజేయాలని కోరారు. మన జిల్లాలో పాల్గొన్న 434 మంది రైతులు మాట్లాడుతూ రైతు భరోసా ద్వారా సాగు చేస్తున్న వారికి మాత్రమే లబ్ధి చేకూరాలని, రియల్ ఎస్టేట్ భూములకు రైతు భరోసా వర్తింప చేయవద్దని విజ్ఞప్తి చేసి, వ్రాతపూర్వకంగా నివేదించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఏడిఏ లు రమేష్, రవికుమార్, అరుణ్ బాబు, దీపక్ ఆనంద్, సాయినారాయణ మరియు వివిధ మండలాల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు హాజరయ్యారు.

2లో..

● భద్రాద్రి జిల్లా/ లక్ష్మీదేవిపల్లి/ అక్షరం న్యూస్


పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా..

# అంగన్వాడీ అభివృద్ధి

- అంగన్వాడీ కేంద్రాల్లో అవసరమైన మేర మరుగుదొడ్లు, విద్యుత్ మరమ్మతులు చేపట్టాలి...
- రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ...
- ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ ఏర్పాటు...
- త్రాగునీరు, టాయిలెట్, విద్యుత్ మొదలగు మౌళిక వసతుల కల్పన...
- జూలై మొదటి వారం నాటికి అంగన్వాడి టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్య బోధనపై శిక్షణ పూర్తి...
- పిల్లల పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు...

2లో






# జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిది

- విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలి: మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖధికారి పి. రామారావు
- బయ్యారం జడ్.పి.హెచ్.ఎస్ వెంకట్రాంపురం పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖధికారి

**మహబూబాబాద్ /గార్ల /అక్షరం న్యూస్:** మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖధికారి పి. రామారావు బయ్యారం మండలం ఆకస్మిక తనిఖీలో భాగంగా జడ్పీహెచ్ఎస్ వెంకట్రాంపురం పాఠశాలను సందర్శించారు.ప్రస్తుత విద్య సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు 100% ఫలితాలు సాధించాలని,జిపిఏ 10/10 లు అందరూ విద్యార్థులు సాధించాలని పాఠశాల పేరు ప్రఖ్యాతలు నిలబెట్టే విధంగా ఉపాధ్యాయుల సమక్షంలో విద్యార్థులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు.6 నుంచి 10వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకాల్లో ముందు మాట పేజీ చించివేసి క్యూఆర్ కోడ్ కనిపించకుండా మరల పుస్తకాన్ని అంటించడం చేయాలి అన్నారు.బయట వైపు వందేమాతరం, జాతీయ గీతం కనిపించేలా, చేశారా లేదా అనే విషయంపై తెలుగు పాఠ్యపుస్తకాలను పరిశీలించారు. 8,9 తరగతులు చదివే విద్యార్థులను సబ్జెక్టుకు సంబంధించి పూర్వ విజ్ఞానాన్ని రాబట్టారు. పదవ తరగతి విద్యార్థులు మొదటి ఈఎం బ్యాచ్ అయినా మిగతా2 లో..

# పూర్వప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్వాడీ అభివృద్ధి

**మహబూబాబాద్ /గార్ల /జూన్ 25/అక్షరం న్యూస్:** పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మహిళా, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి వాకాటి కరుణ. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీలను అభివృద్ధి చేయాలని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అన్నారు. రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ అంగన్ వాడీ కేంద్రాల అభివృద్ధిపై రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, జిల్లా సంక్షేమ అధికారి వరలక్ష్మి, సంబంధిత అధికారులతో కలిసి పాల్గొన్నారు. పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలుగా అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ప్రణాళికలను, జిల్లా స్థాయిలో చేపట్టాల్సిన చర్యలు, పిల్లలలో పోషక లోపం నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, తదితర అంశాలను రాష్ట్రమహిళా శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి వాకాటి కరుణ మాట్లాడుతూ, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్ వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను




దృష్టిలో ఉంచుకొని చిన్నవయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశుభ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు %శ్రీ. %అంగన్ వాడీ కేంద్రాలలో సివిల్ వర్క్స్ కోసం మంజూరు చేసిన నిధులను వినియోగించుకుంటూ ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనులు పూర్తి చేయాలని అన్నారు. జిల్లా స్థాయిలో జరుగుతున్న అంగన్ వాడీ శిక్షణ కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లలకు ఏక రూప దుస్తులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. జూలై నెలలో అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్య కేంద్రాలను ప్రారంభించడం జరుగుతుందని, అప్పటి వరకు నిర్దేశించిన పనులు పూర్తి చేయాలని అన్నారు. చిన్నపిల్లల్లో పోషక లోపాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, ముందస్తుగా పోషక లోపం గల పిల్లలను అంగన్ వాడీ టీచర్ల ద్వారా గుర్తించాలని అన్నారు. ప్రతి గ్రామం, పట్టణ ప్రాంతాల్లో ఉన్న అంగన్ వాడీ టీచర్లు వారి పరిధిలో ఉన్న పిల్లల ఎదుగుదల గమనించాలని, అవసరమైన వారికి అదనపు పౌష్టికాహారం, పోషకాలు అందించాలని అన్నారు. గ్రామాలలో, పట్టణాలలో ఉన్న 1 నుంచి 6 సంవత్సరాల లోపు పిల్లలను అంగన్ వాడి కేంద్రాలలో రిజిస్టర్ చేయించి వారికి రెగ్యులర్ గా పౌష్టికాహారం అందించాలని అన్నారు. అంగన్ వాడీ కేంద్రాలలో ఉన్న పిల్లల ఎదుగుదల వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, వయసుకు తగిన బరువు ఎత్తు లేని పిల్లలను గుర్తించాలని, పిల్లలలో ఉన్న ఎదుగుదల, మానసిక సమస్యలను ముందస్తుగా గుర్తిస్తే వాటిని త్వరితగతిన పరిష్కరించె అవకాశం ఉంటుందని అన్నారు. శారీరక, మానసిక వైకల్యం ఉన్న పిల్లలకు దివ్యాంగ సర్టిఫికెట్ త్వరితగతిన అందించేందుకు సదరం క్యాంపులలో అవసరమైన మేర స్లాట్ ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా లోని అంగన్ వాడీ కేంద్రాలలో మంజూరైన సివిల్ వర్క్స్, పెండింగ్ వర్క్స్, ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో త్రాగు నీరు, అవసరమైన మేర టాయిలెట్ల నిర్మాణం, విద్యుత్ మరమ్మత్తు మొదలగు పనుల పై పూర్తి నివేదికలు రెండు రోజుల్లో సమర్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ వీడియో సమావేశం లో ఐసిడిఎస్ అధికారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా పథక అమలుకు పటిష్ట కార్యాచరణ చేస్తున్నడు తెలిపిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

**ఖమ్మం/ తల్లాడ జూన్ 25 (అక్షరంన్యూస్):** రైతు భరోసా పథక అమలుకు పటిష్ట కార్యాచరణ చేస్తున్నట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి. చిన్నారెడ్డి, కోదండ రెడ్డి, వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో కలిసి రాష్ట్రంలోని రైతులతో వీడియో కాన్ఫరెన్సీ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించి, రైతు భరోసా పథకం పై వ్యవసాయ మంత్రి అభిప్రాయ సేకరణ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల నుండి అభిప్రాయ సేకరణను క్రోడీకరించి, రైతు భరోసా పై కార్యాచరణ చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ పరిశోధనా సంచాలకులు డా. మల్లారెడ్డి ప్రస్తుత వానాకాలం నందు వివిధ దశలలో ఉన్న పంటలకు సంబంధించి



సూచనలు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, రైతులు కూసుమంచి రైతు వేదిక నుండి పాల్గొనగా, జిల్లాలో రఘునాథపాలెం మండలం వి. వెంకటాయపాలెం, కొనిజర్ల మండలం తనికెళ్ళ, కల్లూరు మండలం కొర్లగూడెం, బోనకల్, కూసుమంచి రైతువేదికల నుండి పెద్ద సంఖ్యలో రైతులు వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

# జీవితంలో పదవ తరగతి తొలిమెట్టు లాంటిది

(మొదటి పేజీ తరువాయి)

కూడా ఏమాత్రం ఇబ్బంది పడకుండా జిపిఏ 10/10 మార్కులను అన్ని సబ్జెక్టులలో పొందే విధంగా ఉపాధ్యాయుల సహకారంతో 100% రిజల్ట్ తో ఉత్తీర్ణులు కావాలని కోరారు. అందుకు తగిన విధంగా విద్యార్థులు ఆబ్సెంట్ లేకుండా చూడాలి అన్నారు.పాఠశాల నమోదు పెంచాలని,ఆబ్సెంట్ విద్యార్థుల వివరాలను మరియు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు తగిన శ్రద్ధ తీసుకోవాలని ప్రధానోపాధ్యాయులను,ఉపాధ్యాయులను కోరారు. మార్కుల గ్రేడు వివరాలను విద్యార్థులు ముఖ్యంగా 9, 10 తరగతి వారు పూర్తి స్థాయిగా తెలుసుకునే విధంగా నమోదు చేసుకొని అందుకు తగ్గట్టుగా జిపిఏ గ్రేడింగ్ స్థాయి పెంచుకోవాలని సూచన



చేశారు. విద్యార్థులందరూ పాఠశాలకు ఎక్కడ నుంచి ఏ విధంగా వస్తున్నారు,అనే విషయాలను ప్రతి పదో తరగతి విద్యార్థిని అడిగి తెలుసుకుని మంచి ఆరోగ్యంగా 10/10 జిపిఏ మార్కులతో ఉత్తీర్ణత కావాలని కోరారు. ప్రధానోపాధ్యాయులు, ఖఉపాధ్యాయులకు గుర్తు చేస్తూ తగిన విధంగా కృషి చేయాలని తెలియజేశారు. పాఠశాల మౌలిక వసతుల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

## పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాలుగా... అంగన్వాడీ అభివృద్ధి

(మొదటి పేజీ తరువాయి)

అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్య అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అంగన్ వాడీ పూర్వ ప్రాథమిక విద్యా కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయం తీసుకుందని అన్నారు. గత 5 నుంచి 6 సంవత్సరాలుగా పిల్లల సంక్షేమం కోసం కృషిచేసిన ప్రముఖమైన స్వచ్ఛంద సంస్థల సహకారంతో అంగన్వాడీ సెంటర్ల అభివృద్ధి కార్యాచరణ, పిల్లలకు నేర్పాల్సిన పాఠ్యాంశాలు, పిల్లల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యల ప్రణాళిక రూపొందించామని అన్నారు. జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని చిన్న వయసులో పిల్లలకు నేర్పాల్సిన వ్యక్తిగత పరిశు భ్రత, అంశాలు, నైపుణ్యాలతో కోర్సు సిద్ధం చేశామని, అంగన్ వాడీ సెంటర్లలో పిల్లలకు నేర్పించాల్సిన అంశాలను వివరిస్తూ అంగన్ వాడీ టీచర్లకు ప్రత్యేక బుక్ లెట్ రూపొందించామని, జూలై మొదటి వారం నాటికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అంగన్ వాడీ టీచర్లకు పూర్వ ప్రాథమిక విద్యపై శిక్షణ పూర్తి చేయాలని కలెక్టర్ లకు ఆమె సూచించారు. ప్రతి అంగన్ వాడీ సెంటర్ లో ప్లే మ్యాట్ ఏర్పాటు చేయాలని, దీనిని రాష్ట్ర స్థాయి నుంచి అందించడం జరుగుతుందని, అదే విధంగా జిల్లా స్థాయిలో సంక్షేమ శాఖ వద్ద అందుబాటులో ఉన్న నిధులతో ప్రతి అంగన్ వాడీ కేంద్రంలో పిల్లలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేలా వాల్ పెయింటింగ్స్ వేయించాలని అన్నారు .

**పిల్లలకు పౌష్టికాహారం అందజేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**

వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ, పోషక లోపం ఉన్న పిల్లలను గుర్తించి వారి ఎదుగుదలకు దోహదపడే విధంగా పౌష్టికాహారం అందజేసేందుకు ప్రణాళికబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పోషక లోపం ఉన్న పిల్లలకు అదనంగా బాలామృతం అందిస్తున్నామని, దీనివల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని, పిల్లలు సాధారణ స్థితికి చేరుకున్నారని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో అంగన్వాడీ కేంద్రాల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా సంక్షేమ అధికారి విజేత , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంకర పరిచారు నిర్మాణం మరిచారు

**-రోడ్డు నిర్మాణంలో జాప్యం.**
**-ఇబ్బంది పడుతున్న వాహనదారులు.**

**మహబూబాబాద్ జిల్లా/గంగారం/ జూన్25( అక్షరం న్యూస్):** ప్రభుత్వం గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కోట్ల రూపాయలు మంజూరు చేస్తూన్నా..అధికారులు,పాలకుల నిర్లక్ష్యంతో వాటి పనులు పూర్తికాక పలు గ్రామాల రోడ్ల దశ మారడం లేదు.అధ్వానంగా మారిన బావురుగొండ రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వం దాదాపు రూ.2 కోట్లు మంజూరు చేసింది.నిధులు మంజూరైనా పనులు ముందుకు సాగడం లేదు.ఇట్టి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ మూడు కిలో మీటర్ల ఈ మార్గంలో పలు చోట్ల కంకర మాత్రమే వేసి వదిలేయడంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.పనులు ప్రాంభించి నెలలు గడుస్తున్నా, ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారింది.గతంలో గుంతలు పడి ఇబ్బంది పడగా, రోడ్డు నిర్మాణం జాప్యంతో మరో రకంగా ఇబ్దందులు పడడం జరుగుతోందని వాహనదారులు అక్షరం ప్రతినిధి కి తెలిపారు.వాహన టైర్ నుండి కంకర రాళ్లు ఎగిరి పడడంతో పలువురికి గాయాలపాలవుతున్నారు. మరోవైపు దుమ్ము దులితో రహదారి వెంట వెళ్లే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు.అంతేకాక ఈ దారి వెంబడి నిత్యం రైతులు పంట పొలాల వద్దకు వెళ్లాలన్నా కూడా ఇబ్బంది పడుతున్నామని రైతులు గగ్గోలు పెడుతున్నారు.ఈ రోడ్డు గుండా ప్రతి రోజు వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుండగా తాము నరకం అనుభవిస్తున్నామని పలువురు వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.






## సీజనల్ వ్యాధులతో జర జాగ్రత్త...

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...**
**- దోమలకు అవకాశం ఇవ్వొద్దు..**
**- ప్రజలకు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విజ్ఞప్తి..**



**ఖమ్మం/ తల్లాడ జూన్ 25 (అక్షరంన్యూస్):** వర్షాకాలం వ్యాధులు ముసిరే సీజన్ కావడంతో ప్రజలు మరింత అప్రమత్తంగా ఉంటూ కనీస జాగ్రత్తలు తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిత్యం అప్రమత్తంగా ఉండాలని ప్రజలను కోరారు. వర్షాల నేపథ్యంలో వాతావరణ మార్పులు సంభవించి, సీజనల్ వ్యాధులు వేగంగా ముసురు తాయని పేర్కొన్నారు. చిన్న పిల్లలు, వృద్ధులు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారు అశ్రద్ధ చేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. చేతులు శుభ్రంగా కడుక్కుని, తీసుకునే ఆహారం, తాగునీటి విషయంలో జాగ్రత్తగా ఉండా లన్నారు. దోమలు కుట్టకుండా దోమ తెరలు ఉపయోగించా లన్నారు. నివశిస్తున్న ప్రాంతా లను పరిశుభ్రంగా ఉంచు కుంటూ చుట్టుపక్కల ఎక్కడా మురుగునీరు నిల్వ ఉ0డ కుండా చూసుకోవాలని కోరారు. బాక్టీరియా, వైరస్ లు, ఫంగస్ , దోమలు వృద్ధి చెందే అవకాశం ఉన్నందున తగు జాగ్రత్తలు తీసుకుంటూ . వీలైనంత వరకు తాజా ఆహారాన్ని తీసుకోవడంతో పాటు కాచి చల్లార్చిన నీటినే తీసుకుంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని నామ నాగేశ్వరరావు ప్రజలను కోరారు.

## నార్సింగిలో జాలర్లపై కత్తితో దాడి చేసిన రౌడీషీటర్

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 25/ అక్షరం న్యూస్ :** నార్సింగిలో రౌడీషీటర్ కలకలం రేపాడు. మున్సిపాలిటీ పరిధిలో చేపలు పట్టుకునేందుకు వచ్చే జాలర్లను బెదిరించి డబ్బులు లాక్కున్నాడు. ఈ సంఘటన నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నార్సింగి పోలీసుస్టేషన్ పరిధిలోని పీరంచెరువు జాలర్లు వేటకు వెళ్లారు. ఈ క్రమంలో మంగళవారం తెల్లవారుజామున షూటర్ ఇర్ఫాన్ అనే వ్యక్తి జాలర్ల వద్దకు వచ్చి కత్తితో బెదిరింపులకు పాల్పడ్డాడు. నాతో పెట్టుకోకండి మేరా నామ్ షూటర్ ఇర్ఫాన్ అబ్ తక్ 34 మర్డర్స్ కరా.. తేరేకు బీ జాన్ సేమార్ దాలుంగా అంటూ బెదిరించినట్లు జాలర్లు తెలిపారు. ఓ జాలర్‌కు రెండు కత్తిపోట్లు పొడిచాడు. జాలర్ వద్ద ఉన్న రూ.11 వేల నగదును లాక్కున్నాడు. దీంతో జాలర్లు అక్కడ నుంచి పారిపోయారు. ఈ మేరకు బాధితులు మంగళవారం పోలీసులను ఆశ్రయించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రారంభించారు. ఇర్ఫాన్ గత వారం జైలు నుంచి ఇర్ఫాన్ బయటకు వచ్చినట్లు తెలుస్తుంది.

## ఫర్టిలైజర్ షాప్ యజమానులు నిబంధనలు పాటించాలి

**- జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్**



**నల్గొండ/ అడవిదేవులపల్లి/ జూన్ 26 /అక్షరం టౌన్ న్యూస్ :** విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల విక్ర%తీ%యాల్లో ఫర్టిలైజర్ షాపుల డీలర్లంతా వ్యవసాయ శాఖ నిబంధనలు తప్పనిస రిగా పాటించాలని జిల్లా వ్యవసాయ అధికారి (డీఏఓ) పాల్వాయి శ్రవణ్ కుమార్ అన్నారు. మంగళవారం అడవిదేవులపల్లి మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లను పరిశీలంచారు. అనం తరం మాట్లాడుతూ నకిలీ విత్తనాలను విక్ర యిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరిం చారు. వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు మీ ప్రాంతానికి అనువైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ఆయన వెంట ఏఓ సైదా నాయక్ ఉన్నారు.

# నార్సింగిలో పారిశుద్ధ్యానికి పెద్దపీఠ






**- మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్**

**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 25/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీలో పారిశుద్ధ్యానికి ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని ఒకటవ వార్డు వట్టినాగులపల్లిలో చైర్ పర్సన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ కమీషనర్ ప్రవీణ్ రెడ్డితో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మెన్ మాట్లాడుతూ ప్రజలు పారిశుద్ధ్య నిర్వాహణలో భాగస్వాములు కావాలన్నారు. మున్సిపల్ సిబ్బందితో పాటు ప్రజలు సహకరిస్తేనే మున్సిపాలిటీ పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఈ మేరకు ప్రజలు సహకారం ఆశిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ యాదమ్మ, శానిటేషన్, ఇంజినీర్ డిపార్ట్ మెంట్ ప్రజలు తదితరులు తదితరులు పాల్గొన్నారు.

# పందెం వాగు నాలాను సందర్శించిన మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 25/ అక్షరం న్యూస్ :** మణికొండ మున్సిపాలిటీ పరిధిలో పందెం వాగు నాలా పరిరక్షణకు చొరవతో ది సిటిజన్స్ కౌన్సిల్ పని చేస్తుందని కౌన్సిల్ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు. మంగళవారం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి పందెం వాగును ది సిటిజన్స్ కౌన్సిల్ కోరిక మేరకు సందర్శించారు. ఈ సందర్భంగా సీతారాం ధూళిపాళ మాట్లాడుతూ తానాషా నగర్ హుడా కాలనీ దగ్గర ఉన్న అంబుయన్స్ కోర్ట్ యార్డ్ బహుళ అంతస్తుల సముదాయం నుంచి ఎంప్లాయిస్ కాలనీ దగ్గర ఉన్న పందెం వాగు నాలా వరకు పర్యటించి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పైప్లైన్ పనులను పరిశీలించినట్లు తెలిపారు. ప్రధాన మౌలిక సదుపాయాలు మంచినీరు, రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థలను అభివృద్ధి పరచకుండా బహుళ అంతస్తు సముదాయాలకు అనుమతులు ఇచ్చిన కారణంగా ఇక్కడ స్థానికులకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలియజేశారు. మొత్తం మణికొండ పురపాలక సంఘానికి ఏకైక మురుగునీరు పారే వ్యవస్థ పందెం వాగు నాలా కావడంతో నాలాని బాక్స్ డ్రైన్ రూపంలో ఆధునకరణ, అభివృద్ధి చేయకుండా పెద్ద పెద్ద బహుళ అంతస్తు సముదాయాల నుంచి వచ్చే మురుగు నీరుతో మణికొండ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతారని తెలిపారు. ఇప్పటికే వర్షాకాల సమయంలో పలు కాలనీలు. పందెం వాగు నాలా ద్వారా మునిగిన సందర్భాలు చాలా ఉన్నాయని తెలియజేశారు. మౌలిక సదుపాయాలు అభివృద్ధి చేయకుండా మునిసిపల్ శాఖ వారు బహుళ అంతస్తు సముదాయలకు అనుమతులు ఇవ్వద్దని విన్నవించినట్లు వివరించారు. సందర్శించిన వారిలో మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్ కుమార్, డిఈ జ్యోతి, పబ్లిక్ హెల్త్ సూపర్డెంట్ ఇంజనీర్ వెంకటేశ్వర్లు, ది సిటిజన్స్ కౌన్సిల్ ఉపాధ్యక్షుడు లక్ష్మణరావు, కార్యదర్శి ఆరిఫ్, ఉప కార్యదర్శి ఉపేందర్ నాథ్ రెడ్డి, కోశాధికారి దిలీప్, తానాషా నగర్ హుడా కాలనీ అధ్యక్షుడు రాజశేఖర్, ఎంప్లాయిస్ కాలనీ అధ్యక్షుడు పెంటారెడ్డి పాల్గొన్నారు.

# కావటి జ్ఞానేశ్వరి పుట్టినరోజు సందర్భంగా 55 కుర్చీలు వితరణ





**ఓదెల/ పెద్దపల్లి జూన్25(అక్షరం న్యూస్):** ఓదెల మండల లోని భాయంపల్లి గ్రామానికి చెందిన కాబట్టి జ్ఞానేశ్వరి పుట్టినరోజు సందర్భంగా మల్లికార్జున మండల సమైక్యకు సంఘానికి 55 కుర్చీలు అందజేసిన జ్ఞానేశ్వరి కి ఘనంగా సన్మానం చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మండల సమైక్య అధికారులు సంఘం అధ్యక్షులు .ఓదెల మండల కేంద్రంలో మల్లికార్జున మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం విఓఏ ల మరియు వివో అధ్యక్షురాలతో సమావేశం ఏపీఎం మరియు ఎమ్మెస్ అధ్యక్షురాలు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేసినారు ఈ సందర్భంగా కావటి జ్ఞానేశ్వరి పుట్టినరోజు సందర్భంగా 55 కుర్చీలను మల్లికార్జున మండల సమైక్య కార్యాలయముకు అందజేసిన జ్ఞానేశ్వరినీ ఎమ్మెస్ అధ్యక్షులు కమిటీ సభ్యులు ఏపీఎం కార్యాలయ సిబ్బంది ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా జ్ఞానేశ్వరి మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల అనేటివి 1994 లో మొదలయ్యి అనాధి కాలంలోనే 2002 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సంఘాలకు గుర్తింపు ఇచ్చి వెలుగు ప్రాజెక్టు గా నామకరణం చేశాడని ఆ రోజుల్లో ఒక సంఘానికి అప్పు కావాలంటే ఐదు నుండి 15వేల మించి ఇచ్చేవారు కాదు అని .తర్వాత వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఏర్పడ్డ తర్వాత కొంతమేర లోన్లు పెంచుతూ పావలావడ్డీ కి రుణాలు ఇస్తూ వచ్చారు ఆ తర్వాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు ముఖ్యమంత్రిగా ఏర్పడ్డ తర్వాత 5 లక్షల నుంచి 10 లక్షల వరకు ఒక్కో సంఘానికి ఎటువంటి శూరిటి లేకుండా వడ్డీ లేని రుణాలు ఇచ్చేవారు. ఇప్పటి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడ్డ తర్వాత 5 లక్షల నుంచి 20 లక్షల వరకు సంఘానికి అప్పుగా ఇస్తున్నారు. ఎన్ని ప్రభుత్వాలు ఎంతో కొంత చేసుకుంటూ వస్తున్నవి అయినను ఇంకా స్వశక్తి సంఘాలు ఎంతగానో ఎదగవలసిన అవసరం ఉన్నదని దానికి ఇప్పుడున్న ప్రభుత్వం కూడా ఇంకా అండదండగా ఉంటూ ప్రోత్సహించాలని కోరుకుంటున్నాను. అదేవిధంగా మండలంలో 1040 సంఘాలు 41 గ్రామ సంఘాలు ఉన్నాయని మండలంలోని మొత్తం మహిళా సభ్యుల సంఖ్య 10400 మంది సభ్యులు సంఘాలలో ఉన్నారని,స్త్రీ అనుకుంటే ఎలాంటి పనిలోనైనా ముందుండి ఈ కుటుంబాన్ని నడిపించగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, కలిసికట్టుగా ఉంటూఇంకా ఎన్నో విజయాలు సాధించాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల సమాఖ్య పాలక వర్గం సభ్యులు రజిత,లలిత,జ్యోతి,ప్రేమలత ,ఏపీఎం లతా మంగేశ్వారి,సీసీ లు మారేళ్ళ శ్రీనివాస్,పాలితం మల్లయ్య, ఓజ్జె కొమురయ్య, విజయ,రాజకుమారి,ఆపరేటర్ పవన్,అకౌంటెంట్ భవాని లతో పాటు అన్ని గ్రామ సంఘాల అధ్యక్షులు,విఓఏ లు పాల్గొన్నారు

# జాబ్ మేళాకు అపూర్వ స్పందన

**- భారీగా తరలివచ్చిన యువత..**
**- నిరుద్యోగులకు మంచి అవకాశం కలెక్టర్ ప్రమేల సత్పతి**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 25 (అక్షరం న్యూస్):** తిమ్మాపూర్ మండల కేంద్రంలోని కొత్తపల్లి సాయిరాం గార్డెన్ లో ఎమ్మెల్యే కవ్వంపల్లి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు అపూర్వ స్పందన లభించింది. మానకొండూర్ నియోజకవర్గంలోని నిరుద్యోగ యువత జాబా మేళాకు పెద్ద సంఖ్యలో హాజరై ఉద్యోగాలు పొందారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి ముఖ్య అతిథిగా హాజరై యువతనుద్దేశించి మాట్లాడారు ఉద్యోగ అవకాశాల కోసం నిరుద్యోగ యువత లెన్స్ యాప్ డౌన్లోడ్ చేసుకోవాలని కోరారు. యువతను సన్మార్గంలో పయనింపజేసేందుకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రకటించారు. అనంతరం 68 కంపెనీలకు చెందిన ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీటికి సుమారు 3 వేల మంది అభ్యర్థులు హాజరయ్యారు. ప్రముఖ కంపెనీలైన కేపీఆర్ డెవలపర్స్, అపోలో ఫార్మసీ, ఈక్విటీ సెక్యూరిటీ సర్వీస్, ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్, మనీ పవర్ గ్రూప్, ఆదిత్య ఈకో ఆర్గానిక్స్, జనిత్ క్రాప్ కేర్, సింధుజ మైక్రో క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్, కంపెనీలతో పాటు బ్యాంకింగ్ సంస్థలు కూడా ఉద్యోగులను రిక్రూట్ చేసుకున్నాయి. నెలకు కనీసం 10 వేలు మొదలుకుని 40వేల జీతంతో సుమారు 500 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించచగా కలెక్టర్ చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ అనురాధ, మానకొండూర్ ముద్దసాని సులోచన, తిమ్మాపూర్ తాహాశీల్దార్ కనకయ్య, తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి





**- అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్**

**ఖమ్మం/ తల్లాడ జూన్ 25 (అక్షరంన్యూస్):** ధరణి లో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కూసుమంచి మండల తహసీల్దార్ కార్యాలయం సందర్శించి, ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నిర్ణీత గడువులోగా ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని తెలిపారు. అధికారులను ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కూసుమంచి మండల తహసీల్దార్ సురేష్, అధికారులు, సిబ్బంది, తదితరులు వున్నారు.

# క్లస్టర్‌లో చేపడుతున్న సర్వేని క్షేత్రస్థాయిలో తనిఖీ





**ఖమ్మం /తల్లాడ జూన్ 25 (అక్షరంన్యూస్):** జిల్లాలో గత సంవత్సరంలో పంటలు వేయని భూములకు సంబంధించి, ప్రస్తుత పరిస్థితులు తెలుసుకోవడానికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ అప్లికేషన్ యాప్ ద్వారా క్షేత్ర స్థాయి సర్వే ను మంగళవారం నుండి ప్రారంభించినట్లు అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తెలిపారు. మంగళవారం అదనపు కలెక్టర్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల తో కలిసి, కూసుమంచి మండల కేంద్రం, కూసుమంచి క్లస్టర్ లో చేపడుతున్న సర్వే ని క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వ్యవసాయ భూముల సర్వే ను వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ, గ్రామీణాభివృద్ధి సంస్థ కు చెందిన అధికారులచే చేపట్టి , ప్రభుత్వానికి నివేదికను సమర్పిస్తామని అన్నారు. జిల్లాలో ఎంపిక చేయబడిన సర్వే నెంబర్లతో ఇట్టి సర్వే ప్రక్రియ చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు విజయ్ చందర్, కూసుమంచి మండల వ్యవసాయ అధికారిణి వాణి, అధికారులు, రైతులు తదితరులు ఉన్నారు.

## నార్సింగి మున్సిపల్ చైర్మెన్‌కు సన్మానం



**రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / జూన్ 25/ అక్షరం న్యూస్ :** నార్సింగి మున్సిపాలిటీ చైర్మన్ మైలారం నాగపూర్ణను మర్యాదపూర్వకంగా కలిసి ఆర్. పి లు శాలువాతో మంగళవారం సన్మానించారు. డ్వాక్రా గ్రూప్ మహిళలు డ్వాక్రా భవనం నిర్మించాలని చైర్మన్ ని కోరగా స్థానిక కౌన్సిలర్స్ తో చర్చించి ముందుకు తీసుకెళ్తాము అని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీలు, ఆర్ పి లు, మస్రత్ జానూ, టిఎంసి స్వామి, అధ్యక్షురాలు చంద్రకళలు తదితరులు పాల్గొన్నారు.

## నాపై వస్తున్న దుష్ప్రచారం నమ్మొద్దు

**- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**



**కరీంనగర్, తిమ్మాపూర్ జూన్ 25 (అక్షరం న్యూస్):** మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సోమవారం స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. అయితే తాను గుండెపోటుకు గురైనట్లు జరుగుతున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని, వదంతులు నమ్మొద్దంటూ కవ్వంపల్లి ఓ వీడియోను రిలీజ్ చేశారు. తన ఆరోగ్యం విషయంలో మానకొండూర్ నియోజకవర్గ ప్రజలు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, సోమవారం స్వల్ప అస్వస్థతకు గురికావడంతో విశ్రాంతి తీసుకోవాలని వైద్యులు సూచించారని వెల్లడించారు. వైద్యుల సూచనల మేరకే మంగళవారం కొత్తపల్లి సాయిరాం ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన మెగా జాబ్ మేళా ప్రారంభోత్సవానికి హాజరు కాలేకపోయానని ఎమ్మెల్యే తెలిపారు.

## మొన్న మక్కాన్సింగ్ నేడు గడ్డం వంశి..

**- సింగరేణి కార్మికుని డ్రెస్ లో ప్రమాణం**



**జ్యోతి నగర్ జూన్ 25 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:** నవంబర్లో రామగుండం శాసనసభ్యుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, సింగరేణి కార్మికుని వేషధారణతో అసెంబ్లీలోకి అడుగుపెట్టగా, మంగళవారం పెద్దపల్లి పార్లమెంట్ ఎంపీ గడ్డం వంశి ఢిల్లీలోని పార్లమెంట్లో ప్రమాణ స్వీకారం చేశారు. గడ్డం వంశీ సింగరేణి కార్మికుని కార్మికులు వేసుకునే నీలం రంగు చొక్కా ప్యాంట్ ధరించి పార్లమెంట్ లోకి అడుగుపెట్టారు. అనంతరం ఆంగ్లంలో ఆయన ప్రమాణ స్వీకారం చేశారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం లో సింగరేణి కార్మికులు ఉండే అసెంబ్లీ నియోజకవర్గాలు రామగుండం మంథని మంచిర్యాల చెన్నూరు బెల్లంపల్లి ఉన్నాయి. రాష్ట్రానికి మూలాధారమైన బొగ్గు గనుల్లో పనిచేసే కార్మికులను గౌరవించడానికి ఆయన కార్మికుడే ఢిల్లీ ప్రతినిధిగా ఎదిగాడనే ప్రత్యేక గా ఆయన ఈ డ్రెస్ ధరించారు. కాగా రామగుండం శాసనసభ్యుడు మొక్కాన్సింగ్ రాజ్ ఠాగూర్ కూడా నవంబర్ 7న జరిగిన ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి ఆ తర్వాత అసెంబ్లీ సమావేశాలకు సింగరేణి కార్మికుని మాదిరిగా తట్ట చెమ్మస్ పట్టుకొని సింగరేణి కార్మికులు వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ తరం కొత్త ఆలోచనలకు నిదర్శనంగా ఈ ఇద్దరు సింగరేణి కార్మికులు వేషధారణతో చట్టసభల్లోకి అడుగుపెట్టడం సర్వత్ర ప్రశంసనీయమైంది.